
విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
8-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 158

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన

ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు
- మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు అగ్నికి ఆహుతి
- సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ




2లో

# రేవంత్ కాంగ్రెస్ కాదు.. బీజేపీ మనిషి: కేటీఆర్



కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే

గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం

అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస

బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు

**కామారెడ్డి, ప్రభాత సూర్య :** అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళు లర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు.

2లో



## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు

రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

2లో



## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు

విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి

మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల

2లో

# 'ప్రాణహిత -చేవెళ్ల'ను పునరుద్ధరిస్తాం




మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే

అభివృద్ధి చేస్తున్నాం.. ఇంకా చేసి చూపిస్తాం

వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం

కేసిఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది

దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు

బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి

వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు.



2లో

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు

2లో



దేశ ప్రగతిని చాటేలా

## కేంద్ర బడ్జెట్

భవిష్యత్ దిక్సూచిగా ప్రతిపాదనలు

బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ

క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి

ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్




# ఆధిపత్య పోరు కావాలా.. అభివృద్ధి కావాల?

తూప్రాన్‌లో నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కు

మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**గజ్వేల్, ప్రభాత సూర్య :** తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని మండిపడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ అప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కాగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి




ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి.

ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి..

హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు.

# రేవంత్ కాంగ్రెస్ కాదు.. బీజేపీ మనిషి: కేటీఆర్

కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు. 42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మి, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు.

# 'ప్రాణహిత -చేవెళ్ల'ను పునరుద్ధరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ




ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు.

# దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

**రాజమహేంద్రవరం:** బడ్జెట్ ప్రజలకు మేలుచేసేదిగా, దేశ అభివృద్ధికి దోహదపేడిగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బ్జడెట్ ఎన్నికల బ్జడెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బ్జడెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బ్జడెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. తంవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బ్జడెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బ్జడెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. హకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు.

# మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

**కౌలాలంపూర్,ప్రభాత సూర్య :** మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు.

# ఆధిపత్య పోరు కావాలా.. అభివృద్ధి కావాల?

(మొదటి పేజీ తరువాయి)

ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డలకు నీటి కష్టాలను తీర్చారని తెలిపారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది, ఆర్డీవో ఆఫీస్ తెచ్చింది, ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లు.. కానీ ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారిందని అన్నారు. పది లక్షలు లేని భూమిని కోటి రూపాయలు చేసింది కేసీఆర్. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని హరీశ్‌రావు అన్నారు. రెండేళ్ల నుంచి తూప్రాన్ అభివృద్ధిని అడ్డుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రోడ్లకు గుంతలు పడితే డాంబర్ వేసే దిక్కు కూడా ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ?కేసీఆర్ ఉన్నప్పుడు పంట పంటకు రైతుబంధు పడేది. కరోనా కష్టకాలంలో కూడా ఆపలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు ఎగ్గొట్టాడన్నారు.

# టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,ప్రభాత సూర్య :** భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

**రాయపూర్,ప్రభాత సూర్య :** మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, బిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు.

ప్రభాత సూర్య


# మున్సిపల్ ఎన్నికల సమర శంఖం...

## రజక అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం : టిఆర్ఆర్ఎస్ గోపి రజక

**జనగామ జిల్లా, ఫిబ్రవరి 07( ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రజక అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కులస్తులకు పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో వివిధ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న రజక సామాజిక వర్గ అభ్యర్థులకు కుల బాంధవులు అండగా నిలవాలని ఆయన కోరారు. రజకుల ఐక్యతను చాటేలా మన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మన అమూల్యమైన ఓటుతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మద్దతు కూడా కూడగట్టి మన వారిని కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీసీల రాజ్యాధికారం రావాలనే ధ్యేయంతోనే ఈ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మాట్లాడుతూ.. రజక కులస్తులు అందరూ కలిసికట్టుగా అభ్యర్థులకు సహకరించాలని,



ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ ఇతర సామాజిక వర్గాలను కూడా మోటివేషన్ చేయాలని కోరారు. రజక అభ్యర్థుల గెలుపు మన జాతి గౌరవాన్ని పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ మామిడాల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న,కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మీ , మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు దివ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పెలిమెల్లి వెంకటయ్య,జిల్లా ముఖ్య సలహాదారులు మెంతన కిష్టయ్య,మడెల్ పాటి రమేష్ ,జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య,కొడకండ్ల మండల అధ్యక్షులు రాపోలు సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170వ అన్నదాన కార్యక్రమం.....

**చందానగర్ ప్రభాత సూర్య:**హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170వ అన్న దాన కార్యక్రమంలో ఈ శనివారం చందానగర్ గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో కలిసి చైర్మన్ విజయ్ కుమార్ ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నాదాన కార్యక్రమంలో సుమారు 2000లకు పైగా ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అన్న దాన కార్యక్రమంతో పాటు అనేక సేవా కార్యకారమాలు సైతం చేపడుతున్నామని ఈ సందర్భంగా హేప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో నేడు ఘనంగా బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం..

### లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో భారీ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. క్రీడల పట్ల యువతకు ఆసక్తిని పెంపొందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంటు ఆదివారం ఉదయం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. అనంతరం పోటీలలో గెలిచిన విజేతలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుపబడును. టోర్నమెంట్ వివరాలు:నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ నేతృత్వంలో జరుగుతాయి. వేదిక: ఫ్రెండ్స్ బాడ్మింటన్ కోర్టు, శ్రీ ఆరోబిందో కాలనీ, జె పి నగర్, మియాపూర్, హైదరాబాద్. ఈ క్రీడా పోటీలకు స్థానిక యువత, బాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.



## ఆకట్టుకున్న 'దేవార్చన' భరత నాట్య నృత్య ప్రదర్శన...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్ధం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.



## ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడిపూజా..



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడి పూజా కార్యక్రమాన్ని మాదాపూర్ లోని కుమ్మరి బస్తి లో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి జ్యోతిలింగం, శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు శ్రీ ఆనందిచారి గురుస్వామి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజ కార్యక్రమానికి అన్నదాత ప్రభువులు శ్యాములేటి దంపతులు చంద్రయ్య, లక్ష్మమ్మ అన్నదాత ప్రభువులుగా సేవలందించారు. ఈ పూజ కార్యక్రమానికి భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని పూజ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో శ్యామ్ లేటి రాజేష్ , శ్యామ్ లేటి అభిలాష్ ,యాదగిరి, గడ్డ కుమార్, భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించారు.

## పురపాలక ఎన్నికలలో మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి


### సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**చౌటుప్పల్ ఫిబ్రవరి 7. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక ఎన్నికలలో భారాస, సిపిఐఎం మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జూన్ వేస్లీ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో 9వ వార్డు అభ్యర్థి దండ అరుణ్,10వ వార్డు గోశిక సుమతి,16వ వార్డు బత్తుల జయమ్మ,19వ వార్డు బత్తుల శ్రీశైలం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారంలో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జూన్ వేస్లీ లు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పురపాలక ఎన్నికలలో నాయకులు,కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా చివరి నిమిషం వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. వార్డు సమస్యలు పరిష్కారం కావాలి అంటే మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పురపాలక కేంద్రంలో డ్రైనేజీ, రోడ్డు, మంచినీటి సమస్యలతో అనునిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణం అభివృద్ధి,వార్డుల అభివృద్ధి మిత్రపక్షాల బలపరిచిన అభ్యర్థులతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని అన్నారు. అలోచన చేసి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి సీపీఎం నాయకులు బూరుగు కృష్ణ రెడ్డి, ఎండి పాష, గోశిక కరుణకర్, గంగాదేవి సైదులు,జెల్లల పెంటయ్య, వనం ఉపేందర్,గుణమోని ఐలయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.


## మిర్యాలగూడ పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ ఫిబ్రవరి 7:- (ప్రభాత సూర్య)** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 42, 43, 44, 48, 27, 28, 24, 1, 2, 13 వార్డులలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేయమని విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసి మనకి అప్పగించారు ఐనా కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ, నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమాలను పేదలకు అందిస్తామన్నారు. ప్రతిఒక్కరు మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డులలో అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యులవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నిక విధుల పాల్గొనే ఉద్యోగస్థుల పోస్టల్ బ్యాలెట్ వేసే సెంటరు అంబేద్కర్ భవన్లో ఏర్పాటు




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని మున్సిపాలిటీ సమీపంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఎస్సీ భవన్ లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 8 సాయంత్రం 5 గంటల వరకు కేటాయించిన కేంద్రలలో ఉంచిన బాక్సులో వేయవచ్చు న్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

### మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి



**చౌటప్పుల్.ఫిబ్రవరి 07. ప్రభాత సూర్య :** ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి తెలిపారు .ఓటర్లలో చైతన్యం నింపేందుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ తంగడిపల్లి రోడ్డు చౌరస్తా మీదుగా నాగులకుంట జంక్షన్కు చేరుకుంది. అక్కడ విద్యార్థులు, మహిళా సంఘాలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి భారీ మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అందరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.కుల,మత, జాతి విభేదాలకు అతీతంగా,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా సాగి తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ.అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది, ఎలక్ట్రీషియన్లు, వాటర్మెన్ లు పాల్గొన్నారు. అలాగే మహిళా సంఘం రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘం సభ్యులు, ట్రినిటీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నినాదాలతో పట్టణ వీధుల్లో సందడి చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.

# కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం 12న దేశ వ్యాప్త సమ్మె....

### కాంటాక్ట్ కార్మికులను నట్టేట ముంచుతున్న మోడీ ప్రభుత్వం...

### హక్కులు ,చట్టాలు అన్నిటిని తీసివేస్తున్న కేంద్ర ప్రభుత్వం...

### బిహెచ్ఇఎల్ లో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో సిఐటియు నేత కే రాజయ్య పిలుపు...



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 07:** శనివారం బిహెచ్ఎల్ పరిశ్రమ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల12న దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నారని, ఈ సమ్మెలో బిహెచ్ఎల్ కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, మోడీ ప్రభుత్వము కాంట్రాక్ట్ కార్మికులకు ఎటువంటి హక్కులు, చట్టాలు సౌకర్యాలు లేకుండా చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు, లేబర్ కోడలు అమల్లోకి వస్తే కాంట్రాక్ట్ కార్మికులకు ఏమి మిగలదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ పెట్టుకునే హక్కు ఉండదని, సమ్మె చేసే హక్కు ఉండదని, ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్ తదితర సౌకర్యాలు ఏముండవని, ఇన్స్పెక్షన్ చేసే అధికారులు కూడా ఉండరని, కనీస వేతనం 6000కు పడిపోతుందని ఆయన అన్నారు. కాంటాక్ట్ కార్మికులు కేంద్ర ప్రభుత్వంపై తిరగబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను బానిసలుగా చేయబోతుందని అన్నారు, రాబోయే కాలంలో ఇక పర్మనెంట్ అనేది ఉండదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొడక్షన్లో కోరు డిపార్ట్మెంట్లో అన్నిటల్లో కూడా ఫిక్స్డ్ టర్మ్ వాళ్ళతోనే పని చేయించుకుంటారని అన్నారు.ఎటువంటి హక్కులు, సౌకర్యాలు ఉండవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీస సౌకర్యాలు కూడా అడగకూడదు అని, ఫిర్యాదు చేస్తే కూడా పట్టించుకోరని, అధికారులు కూడా మారిపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12 నాడు కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగుల్ భాష ,నగేష్, రమేష్, ప్రభాకర్, లింగం, జ్యోతి బాబు, శ్రీనివాసరావు ,రవి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడిపూజా..

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడి పూజా కార్యక్రమాన్ని మాదాపూర్ లోని కుమ్మరి బస్తి లో శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి జ్యోతిలింగం, శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు శ్రీ ఆనందిచారి గురుస్వామి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజ కార్యక్రమానికి అన్నదాత ప్రభువులు శ్యాములేటి దంపతులు చంద్రయ్య, లక్ష్మమ్మ అన్నదాత ప్రభువులుగా సేవలందించారు. ఈ పూజ కార్యక్రమానికి భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని పూజ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బీ ఆర్ ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి, లక్ష్మణ్ శ్యామ్ లేటి రాజేష్ , శ్యామ్ లేటి అభిలాష్ ,యాదగిరి, గడ్డ కుమార్,తదితరులు భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించారు.



## ట్రాఫిక్ మార్షల్స్ లక్ష ప్రమాద బీమా....




### సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ ఒక్క లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ పది సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, “నో హాంకింగ్” వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ... సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు.మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

## భార్య వివాహేతర సంబంధం మనస్థాపంతో భర్త ఆత్మహత్య



**మర్రిగూడ, ఫిబ్రవరి 07 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలం చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణం ముంపు గ్రామమైన వెంకయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకేపల్లితండాలో శనివారం జరిగింది. మర్రిగూడ పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన జటావత్ బాలాజీ, రజిత దంపతులు తండాలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే రజిత స్థానికంగా విఓఏగా విధులు నిర్వహిస్తుండగా బాలాజీ హైదరాబాద్ లో టాక్సీ నడుపుతూ అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిపోయేవాడు. ఈ క్రమంలో అతని భార్య అదే తండాకు చెందిన వరుసకు మరిది అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జటావత్ హాథీరామ్ తో గత కొన్ని నెలలుగా వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలిపారు. ఇదే విషయమై గతంలో రెండు, మూడుసార్లు పెద్దల సమక్షంలో హెచ్చరించినట్లు తెలిపారు. కాగా తన విధానం మార్చుకొని రజిత ఈనెల రెండో తారీకున హాథిరామ్ తో సన్నిహితంగా ఉన్న విషయము కళ్లారా చూశాడన్నారు. ఈ ఘటనతో మనస్థాపం చెందిన బాలాజీ (35) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఆ విషయం గమనించిన తన కుమారుడు చరణ్ కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారూ వచ్చి కిందకు దింపి కోన ఊపిరితో ఉన్న బాలాజీని వెంటనే చికిత్స నిమిత్తము హైదరాబాదుకు హాస్పిటల్ తరలించాతన్నారు. చికిత్స పొందుతూ ఆయన శనివారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తమ్ముడు జటావత్ సాగర్ ఫిర్యాదు మేరకు రజిత, హాథిరామ్ లపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం బాలాజీ శవాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు. కాగా మృతుడికి ఒక కుమార్తె దీక్ష , కుమారుడు చరణ్ లు ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయి ఉండి ఇటువంటి ఘటనకు పాల్పడిన జటావత్ హాథిరామ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సైబర్ మోసాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్




**తుర్కయంజాల్,ఫిబ్రవరి 07, ప్రభాత సూర్య:** సైబర్ నేరగాళ్లు కేవలం బాధితుల బ్యాంకు ఖాతాలను మాత్రమే ఖాళీ చేయడం లేదని, వారి భవిష్యత్తు ను,కుటుంబాల ఆనందాన్ని,చివరికి మనశ్శాంతిని కూడా హైజాక్ చేస్తున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాల వల్ల కలిగే నష్టం ఎంత తీవ్రంగా ఉంటోందంటే, ఆ బాధ నుండి కోలుకోవడానికి బాధితులకు జీవితకాలం కూడా సరిపోవడం లేదని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్‌లో ‘జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్’ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రజల్లో చైతన్యం రావడం అత్యవసరమని, ముఖ్యంగా విద్యావంతులే లక్ష్యంగా నకిలీ సెబీ సర్టిఫికేట్లు చూపిస్తూ స్టాక్ మార్కెట్ మరియు ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నగరంలో రోజుకు సుమారు రూ.1 కోటి వరకు ప్రజలు ఇలాంటి మోసాల వల్ల నష్టపోతున్నారని గణాంకాలతో వివరించిన సీపీ .బంగారం,వెండి ధరల హెచ్చుతగ్గులను సాకుగా చూపి అపరిచితులు చేసే ట్రేడింగ్ ప్రతిపాదనలను నమ్మవద్దని కోరారు.సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలను, సమాచారాన్ని పంచుకునేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులు పంపే హానికరమైన ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దని, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఇటీవల కాలంలో నకిలీ పోలీసుల పేరుతో ‘డిజిటల్ అరెస్ట్’ అంటూ వీడియో కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామనే అపరిచిత లోన్ యాప్స్ పట్ల కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.ఎవరైనా దురదృష్టవశాత్తూ సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ‘గోల్డెన్ అవర్’లో 1930 నంబర్‌కు కాల్ చేయాలని, తద్వారా పోగొట్టుకున్న సొమ్మును నేరగాళ్ల ఖాతాల్లో ఫ్రీజ్ చేసి వెనక్కి రప్పించే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ (లా అండ్ ఆర్డర్) సౌత్ రేంజ్ శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, సైబర్ క్రైమ్ డీసీపీ వి.అరవింద్ బాబు,శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి,పోలీస్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి సాధ్యం

## 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుర్వి మంజుల నరసింహ గౌడ్, పబ్బు అరుణ రాజు గౌడ్

**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 2వ వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుర్వి మంజుల నరసింహ గౌడ్ అన్నారు. శనివారం 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పబ్బు అరుణ రాజు గౌడ్ తో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. 2వ వార్డు అభివృద్ధి కోసం చేయి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా పబ్బు అరుణ రాజు గౌడ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పార్టీ తరపున పోటీ చేస్తున్న సుర్వి మంజులను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే వార్డు సమగ్రాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు. పేద కుటుంబాలకు అండగా ఉంటూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 2 వ వార్డులోని అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2వ వవార్డులో సమగ్ర అభివృద్ధి కొనసాగాలంటే వార్డు ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశారు. సుర్వి మంజులను కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా వార్డుగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే వాటర్ ఫిల్టర్ ను ఉచితంగా ఏర్పాటు చేస్తా....పదో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోరెడ్డి జయ శ్రీనివాస్



**ఆలేరు ఫిబ్రవరి 7ప్రభాత సూర్య.:** మూడుసార్లు ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయాను నాకు ఇది చివరి అవకాశం చావో రేవో తేల్చుకోవడానికి ఎన్నికలలో నిలబడ్డాను. దయచేసి నన్ను గెలిపిస్తే వార్డు కు రెండు వాటర్ ఫిల్టర్లు , వార్డులో ఉండే ఆడపిల్ల పెళ్లికి పదివేల రూపాయలు, మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తామని పదవ వార్డు అభ్యర్థి పో రెడ్డి జయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మూడుసార్లు ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయానని ఇది చివరి అవకాశం ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వస్తున్నాను తప్ప ఏదో సంపాదించుకోవాలని ఆశతో కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీస మహేశ్వరి, గోరేమియా, ప్రవళిక, ఉప్పలయ్య, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## నన్ను ఆశీర్వదించండి ... మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా...ఏడవ వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీజని బాలమణి భాస్కర్...

ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ఏడవ వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బీజని బాలమణి భాస్కర్ వార్డు ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, సీసీ కెమెరాలు ,డ్రైనేజీ, సిసి రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల మధ్యలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

## ఏడవ వార్డు అభివృద్ధిలో కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతుల కృషి ఎనలేనిది

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి..


## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చౌటుప్పల్. ఫిబ్రవరి 07. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమంలో భాగంగా 7, 8,16,20 వార్డులలో పార్టీ అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి సాధించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఏడవ అభివృద్ధి కోసం కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతులు చేసిన కృషిని ఆయన అభినందించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తా న్నన్నారు. గత ఎన్నికలలో మున్సిపాలిటీ వార్డులలోని ప్రజలు తనపై చూపిన ఆదరాభిమానాలను మర్చిపోలేదన్నారు. అనంతరం ఏడవ వార్డు అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడో వార్డును మరింతగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే ఏడవ వార్డును గతంలో అభివృద్ధి చేసిన దానికంటే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. వార్డు అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ దే.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య....





**ఆలేరు ఫిబ్రవరి 7ప్రభాత సూర్య :** ఆలేరులో 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారంరోజున కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న పలు వార్డులను 5వ వార్డు అభ్యర్థి చింతకింది మురళి కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అతి త్వరలోనే ఆలేరును రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలేరు మున్సిపల్ ఎన్నికల పూర్తి కాగానే కాంగ్రెస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే పాత మున్సిపల్ భవనం ఎక్కడైతే ఉందో అక్కడనే కొత్త భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. ఆలేరును అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఆకవరం మోహన్ రావు , నీలం వెంకటస్వామి, పిక్క శీను, ఎమ్మెస్ విజయకుమార్, డాక్టర్ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు, కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నన్ను ఆశీర్వదించండి .. ఒకటో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కోమల్ల మౌనిక హరీష్...

**ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాత సూర్య.:** ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని మొదటి వార్డుకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కోమల్ల మౌనిక హరీష్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డు ప్రజలను కలుస్తూ భీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యావంతురాలైన తనకు ఆశీర్వాదం చేసి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, సీసీ కెమెరాలు ,డ్రైనేజీ, సిసి రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల మధ్యలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , కర్రె అశోక్, వార్డు అధ్యక్షులు కటకం మల్లేష్, పట్టణ సెక్రటరీ జెనరల్ సారాబ్ సంతోష్, జూకంటి పెద్ద ఉప్పలయ్య, గ్యాదపాక నాగరాజు, యూత్ అధ్యక్షులు వంశీ, తదితరులు పాల్గొన్నారు

## సీపీఎం పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన యువజన నాయకులు



ఆలేరు, ఫిబ్రవరి 7, ప్రభాత సూర్య :

సీపీఎం పార్టీ యువజన సంఘానికి చెందిన పలువురు నాయకులు శనివారం మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడంలో చేరిన నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఆశించిన అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అక్రమ సంపాదనతో ప్రజాస్వామ్యాన్ని కూనిచేసే విధానాలు అవలంబిస్తున్నారని, ఇందుకు ఉదాహరణగా అభ్యర్థులను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో డీవైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మంగ అరవింద్, సీపీఎం నాయకులు మంగ మౌనిక, మొగిలి పాక కృష్ణ, పర్రె దయాకర్, గంధ మల్ల శోభన్ బాబు, యువజన సంఘం నాయకులు శ్రావణ్, ఉదయ్, కార్తీక్, వంశీ, భరత్, నాని, భాను బాబు, చింటూ, చరణ్, శివ, భరత్, వికాస్ లతో పాటు మరో వంద మంది చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, నాయకులు కొలుపుల హరినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బింగి లత రవి, 4వ వార్డు అభ్యర్థి బీజని కళ్యాణి మధు, 3వ వార్డు అభ్యర్థి యాట శివ, 2వ వార్డు అభ్యర్థి మోతే కనకమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వరికుప్పల వెంకట్ రాములు, అంజన్ రావు..

చింతపల్లి:- ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరంగా మారుతోంది. తాజాగా చింతపల్లి మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన జక్కుల జంగయ్య కుటుంబానికి, ఈ నిధి ద్వారా భారీ ఆర్థిక వెసులుబాటు లభించింది.

**అనారోగ్య సమయంలో ఆర్థిక భరోసా**

జక్కుల జంగయ్య గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, ప్రభుత్వం నుండి 2 లక్షల 38 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును సీపీఐ చింతపల్లి సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరికుప్పల వెంకట్ రాములు కలిసి బాధితుడి కుటుంబానికి అందజేశారు.

**నాయకుల కృషికి కృతజ్ఞతలు**

సీఎం సహాయ నిధి మంజూరు కావడంలో కీలక పాత్ర పోషించి, వెన్నంటి ఉండి సహకరించిన వరికుప్పల వెంకట్ రాములుకు, అంజన్ రావులకు జంగయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ప్రభుత్వానికి, సహకరించిన, నాయకులకు వారు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి..మరికొందరికి గాయాలు

**సంగారెడ్డి, ప్రభత సూర్య:** ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## పుత్తూరులో తీవ్ర విషాదం

### ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య

**తిరుపతి, ప్రభత సూర్య:** పుత్తూరులో తీవ్ర విషాదం నెలకొంది. ఓ తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి బలవన్మరణానికి పాల్పడటం అందరినీ కలచివేసింది. స్థానికంగా నివాసం ఉంటున్న శివ, పద్మ దంపతులకు తేజశ్రీ (7), లాస్య (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీసిటీ ప్రాంతంలో పద్మ భర్త శివ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. శనివారం పద్మ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబకలహాలు లేదా ఆర్థిక ఇబ్బందులే ఈ దారుణానికి కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

## ట్రాఫిక్ మార్షల్స్ కు రూ1 లక్ష ప్రమాద బీమా

### సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**హైదరాబాద్, ప్రభత సూర్య:** ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రూ 1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, 'నో హాంకింగ్' వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

# లేబర్ కోడల రద్దుకై తిరగబడుదాం..





### 12న సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలి..

### బ్రిటిష్ వాళ్ళ కంటే అన్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వం...

### కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వం..

### బొల్లారంలో వివిధ కార్మిక సంఘాల సదస్సు నిర్వహణ...

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 07:** శనివారం ఐడిఎ బొల్లారంలో సిఐటియు, బిఆర్టియు, ఐఎన్ టి యు సి, బి ఎస్ ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య, బి ఆర్ టి యు ఐటీసీ జనరల్ సెక్రెటరీ సాంబశివరావు, ఐఎన్టీయూసీ నాయకులు ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, ఉధృతంగా నిర్వహించాలని ,సమ్మెలో కార్మికులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.లేబర్ కోడ్ ల పై కార్మికులు తిరగబడాలని వారు విజ్ఞప్తి చేశారు. వీటిని రద్దు చేసేంతవరకు దేశమంతటా పోరుబాట పట్టాలని, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో కూడా ఈ రకంగానే ప్రభుత్వాలు వ్యవహరిస్తే తిప్పి కొట్టామని వారు అన్నారు.ఏకపక్షంగా కార్మిక చట్టాలను మార్చడం మంచిది కాదని, దేశంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని, కార్మిక ,ప్రజా, రైతు వ్యతిరేక ప్రభుత్వం అధికారంలో ఉందని వారు అన్నారు. లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎటువంటి హక్కులు, చట్టాలు ఉండవని వారన్నారు. బ్రిటీషుల కాలం కంటే కూడా మోడీ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందని వాళ్ళు ఘాటుగా విమర్శించారు. బ్రిటిష్ కాలంలో కూడా కొన్ని కార్మికులకు హక్కులు, చట్టాలు ఉన్నాయని అన్నారు, కానీ మోడీ ప్రభుత్వ కాలంలో ఎటువంటి హక్కులు చట్టాలు లేకుండా తీసివేస్తున్నారని, ఈది దుర్మార్గమని ఈ విషయాన్ని ఎండగట్టాలని వారు అన్నారు, అందుకే మోడీ ప్రభుత్వంపై ప్రజలంతా తిరగబడాలని వారు హెచ్చరించారు. లేబర్ కోడ్ లు అమలు అయితే యూనియన్ రద్దు అవుతాయని, సమ్మె చేయడానికి ఉండదని, సమ్మె చేస్తే శిక్షిస్తారని, కనీస వేతనం 5వేలకు పడిపోతుందని, యూనియన్ల గుర్తింపు ఉండదని, ఈఎస్,పిఎఫ్ తదితర వాటిని తగ్గిస్తారని, చెకింగ్ లు ఉండవని, యజమాన్యం మీనింగ్ మారిపోతుందని, కనీస వేతనం తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అందుకే కార్మిక లోకం తిరగబడాలని వారు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీలో సవరణలో వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ బిల్లును ఉపసంహరించాలని, విత్తన బిల్లును రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఐడిసి జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, జగన్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి, బిఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, రాములు, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఆలేరు 4 వ వార్డు అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి ని గెలిపించండి


### జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

**ఆలేరు ప్రభత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ( ఎం) అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గారిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . శనివారం రోజున ఆలేరు 4 వ వార్డు సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గెలుపు కోరుతూ జరిగిన ఇంటి ఇంటికి ప్రచారం, ర్యాలీ,కాటమయ్య బజార్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించి ప్రజలకొరకు పనిచేసేవారికి పట్టం కట్టాలన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు ఆలేరు అభివృద్ధి చేసింది లేదని ,ప్రస్తుతం అదే విధానం కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారు ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారిని గెలిపించుకోవడం వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు .పాలకవర్గంలో ప్రజా గొంతుకగా పనిచేస్తారని , ప్రజా సమస్యలు పరిష్కారం కాని యెడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.అలా కాకుండా డబ్బుతో ,మందుతో రాజకీయాలకు వచ్చే వారు ప్రజలకు సేవ చేయలేరని వారు సంపాదన కోసం రాజకీయాలకు వస్తారని తెలియజేశారు. .ఐదు సంవత్సరాలపాటు ప్రజలు నాయకులను ఎన్ని కష్టాలు వచ్చినా భరించవలసి వస్తుందన్నారు. గత పాలకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని ఆలేరు పట్టణంలో మురుగు కాలువల నిర్మాణం సీసీ రోడ్డు నిర్మాణం కమ్యూనిటీ హాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గం విఫలమైందని ఐదు సంవత్సరాల కాలంలో కనీసం చెత్త డంపింగ్ యార్డ్ ను సైతం ఏర్పాటు చేసుకోవాలని దీన వ్యవస్థలో మున్సిపల్ వర్గం ఐదేళ్ల పాలన గడిచిపోయిందని అన్నారు. రాబోయే పాలవర్గంలో కమ్యూనిస్టులను ఒక్కరైనా గెలిస్తే ప్రజా సమస్యలపై నిరంతరం పాలకవర్గాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి జరుగుతుందన్నారు. నాల్గవ వార్డులో గతంలో గెలిచినవారు వార్డును గాలికి వదిలేసిన విషయం మీకు తెలిసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటి సభ్యులు,ఎంఏ ఇక్బాల్ బొలగాని జయరాములు నాయకులు మోరీగాడి రమేష్ సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ వడ్డేమాన్ బాలరాజు గనగాని మల్లేష్ నల్ల మాస తులసయ్య సంగీ రాజు తాళ్లపల్లి గణేష్ బొప్పిడి యాదగిరి చెన్న రాజేష్ కాసుల నరేష్ మోరిగాడి రాజు లక్ష్మణ్ అశోక్ అంజయ్య యాసరపు ప్రసాద్ గొడుగు దాసు ఎండి మతిన్ ఎండి ఖలీల్ ఎండి అమీర్ మో రిగాడు పుష్ప స్వరూప చంద్రకళ ఐలి అంజమ్మ చంద్రకళ మోరిగాడి అనిత వాలి చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

### జగిత్యాల ప్రచారంలో ఉత్తమ్ ధీమా

**జగిత్యాల, ప్రభత సూర్య:** త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లాలో మంత్రి ఉత్తమ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు నామమాత్రపు నిధులే వచ్చాయని అన్నారు. 2014 రాష్ట్ర విభజన హామీల నిధులు ఇప్పటివరకు రాలేదని.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తోందన్ని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేయడానికి మునుముందు వేల కోట్లతో ప్రతిపాదనలు చేయబోతున్నామని తెలిపారు. రాను రాను తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలను అభివృద్ధి చేయడానికి బ్జడెట్?లో వేలకోట్లతో ప్రతిపాదనలు పెట్టి రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు.



## కాంగ్రెస్‌ను గెలిపించండి: కడియం

**జనగామ:** కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో మున్సిపల్ ఎన్నికల్లో 16, 17, 18వ వార్డు కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలను చేపటళట్టిందన్నారు. అందువల్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

**తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం.**



# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్ధోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు

లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం.

# అంతకంతకు పెరుగుతున్న గ్యాప్

**తెలంగాణ రాష్ట్రంలో ఒక విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొంది. వాస్తవానికి అధికారపక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు సాగుతాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో స్వపక్షంలోనే విపక్షం ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు నేతలు ఎవరికి వారుగా మీడియాకు లీకులు ఇస్తున్న నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలపాటు అధికారంలో భారత రాష్ట్ర సమితి ఉంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.**



సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. అందువల్ల నేతలు ఎవరికి వారు అన్నట్టుగా మాట్లాడుతుంటారు.హై కమాండ్ కూడా ఈ తరహా నేతల విషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తూ ఉంటుంది. చర్యలు తీసుకునే విషయంలో కాస్త వెనకా ముందు ఆలోచిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అలా చేయడం వల్లే పరిస్థితి ఇప్పుడు ఇక్కడ దాకా వచ్చింది.రేవంత్ రెడ్డి మధ్య, మిగతా మంత్రుల మధ్య గ్యాప్ ఉందని ప్రచారం జరుగుతుంది. అంతకుముందు కొండ సురేఖ, ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క.. వంటి మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గులాబీ పార్టీ మీడియా, సోషల్ మీడియా ఈ వ్యవహారాలను విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇవి ఎంతవరకు వెళ్లాయంటే.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా భట్టి పావులు కదుపుతున్నారనే ప్రచారం దాకా చేరుకున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన నేతలు వినోదం చూస్తుండడంతో.. ఇదంతా నిజమేనని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు.వాస్తవానికి ఇటీవల నైనీ కోల్ వ్యవహారం తెరపైకి వచ్చిన తర్వాత అందరి దృష్టి భట్టివిక్రమార్క మీద కేంద్రీకృతమైంది. దీనికి ప్రధాన కారణం ఆంధ్రజ్యోతి పత్రిక అధిపతి వేమూరి రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు. రాధాకృష్ణ ఆ స్థాయిలో రాయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు భట్టి విక్రమార్కతో కలిసి ఎన్టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి వ్యాపార సాగిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి వల్ల జరుగుతున్నాయని గులాబీ పార్టీ మీడియా ఆరోపించడం మొదలుపెట్టింది. దీంతో తెరపైకి భట్టి రావాల్సి వచ్చింది. కాకపోతే ఆయన స్వీట్ వార్నింగ్ స్థాయిలో మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. వాస్తవానికి ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలు.. మీడియా రాస్తున్న కథనాలు ఘాటుగా ఉంటే.. వాటికి కాంగ్రెస్ నేతలు ఇస్తున్న బదులు మామూలుగా ఉంటున్నది. అందువల్లే జనాలలో, సమాజంలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు మౌనాన్ని ఆశ్రయించడం అనేక అనుమానాలకు కారణమవుతోంది.ఇటీవల భట్టి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రికి తనకు మధ్య సానుకూల వాతావరణం ఉంది అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి కూడా వివిధ వేదికలలో మంత్రులకు అనుకూలంగా మాట్లాడారు. తమ ప్రభుత్వంపై ఏవైనా వ్యతిరేక కథనాలు రాయాలి అనుకుంటే తన వివరణ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవల వ్యాఖ్యానించడం కొసమెరుపు. ఏది ఏమైనప్పటికీ మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ ఉందని గులాబీ పార్టీ మీడియా, గులాబీ నాయకులు అంటుంటే.. అదంతా ఉట్టి ప్రచారమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టి పారేస్తున్నారు. కానీ ఈ గ్యాప్ లో మిగతా వారికి కావాల్సిన వినోదం.. అంతకుమించి అనే స్థాయిలో మసాలా లభిస్తోంది.

**సీక్రెట్ కాదు.. అఫిషియల్**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రుల భేటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. లోక్ భవన్ నుంచి అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, అలా బహిరంగంగా వెళ్లినప్పుడు అది రహస్య భేటీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల భేటీకి రాజకీయ రంగులు పులుముతూ విష ప్రచారం చేయడం సరికాదని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహాలపై చర్చించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని, దీనిపై చర్చించుకోవడాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలనలో సమన్వయం కోసమే తాము సమావేశమయ్యామని, క్యాబినెట్ అనేది ఒక యూనిట్ లాంటిదని మంత్రి వివరించారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటం సీనియర్ మంత్రులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన చర్చలన్నీ కేవలం ప్రభుత్వం మరియు పార్టీ సమష్టి బాధ్యతలో భాగమేనని, ఇందులో దాపరికాలు ఏమీ లేవని ఆయన తేల్చి చెప్పారు.నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని, అయితే కేవలం ఊహాజనిత కథనాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని శ్రీధర్ బాబు హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోకుండా, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్డం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ధి పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు.



అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.